# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 287 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | నవంబర్ | 26-11-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు
- రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?
- మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

**25, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,**
అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు.

-మిగతా 2 లో




## ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

- 3.8 లక్షల మందికి పైగా దరఖాస్తు
- జనవరి 22 నుంచి జేఈఈ మొదటి సెషన్ పరీక్షలు

**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్

-మిగతా 3 లో

## మనమంతా కలసికట్టుగా
# ముందుకు సాగాలి



- ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి
- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు
- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినోత్సవం
- పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ

**25, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)న్యూఢిల్లీ,**
ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు

-మిగతా 2 లో



## బీజేపీ బాధ్యత వహించాలి

- -అధికారంతో హిందూ, ముస్లింల మధ్య గొడవ
- - యూపీ ప్రభుత్వ తీరు చాలా దురదృష్టకరం
- -సంభాల్ ఘర్షణపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**న్యూఢిల్లీ**
యూపీలోని సంభాల్‌లో చోటు చేసుకున్న హింసాత్మక పరిస్థితులపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. అధికారాన్ని ఉపయోగించి హిందూ, ముస్లింల మధ్య బీజేపీ సృష్టిస్తున్న గొడవ దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం

-మిగతా 2 లో



## రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలింపు పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,**
రాజ్యాంగ ప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలైన పిటిషన్లను తాజాగా కొట్టివేసింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు

-మిగతా 2 లో




## ఢిల్లీకి ఎన్నిమార్లయినా
# వెళుతూనే ఉంటాం

- స్కిల్ యూనివర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి
- ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం
- కేటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా
- విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ ప్రకటన

**25, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్,**
అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త

-మిగతా 2 లో



## 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

- అదానీకి రాష్టంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?
- అదానీతో రాష్ట ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

**25, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,**
సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పై మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో

-మిగతా 2 లో

## ప్రైవేట్ రంగంలో ప్రాజెక్టులు, రోడ్లు

- నిర్మాన నిర్వహణ ఇక సులభతరం
- టోల్ వసూలుతో నిర్వహణా భారం
- ఎపిలో ప్రయోగాత్మక అమలుకు నిర్ణయం

**అమరావతి,**
తెలుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పబ్లిక్,ప్రైవేటు పార్టనర్ షిప్ గురించి ఇటీవలి కాలంలో బాగా ఫోకస్ పెడుతున్నారు. శీఘ్రగతిన అభివృద్ధితో పాటు,ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ మోడల్ కొన్ని విభాగాల్లో అమలు చేస్తున్నారు. జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర, జిల్లా




-మిగతా 2 లో

# విద్యార్థులపై కక్షకట్టిన చంద్రబాబు



- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది
- కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో తిరోగమనం
- విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారు
- 11 లక్షల మంది విద్యార్థులకు ఇబ్బంది
- 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశాం
- ఎన్నికల కోడ్ కారణంగా ఇవ్వలేకపోయాం
- డిసెంబర్ నాటికి 3500 కోట్ల బకాయిలు
- ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

**అమరావతి,**
ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేశారు. జగన్ ఏం పోస్టు చేశారంటే”కూటమి ప్రభుత్వం

-మిగతా 2 లో

# ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం

(మొదటి తరువాయి)

గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు. అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది.

# 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

(మొదటి తరువాయి)

దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి

(మొదటి తరువాయి)

జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు. మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ.

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

(మొదటి తరువాయి)

నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు.

## రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

(మొదటి తరువాయి)

వెలువరించింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేశారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చే జరగలేదని వారు వాదించారు. ఎమ్జ్గ్ం÷న్సీ (1975–77) సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈ పిటిషన్లపై పలు వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 22న తీర్పు రిజర్వ్ చేసి, తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేసింది. ఈ పదాలకు వివిధ వివరణలున్నాయని.. వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 'సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మీరు దీనిని మరో రకంగా చూడకూడదు. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుంది. ఇక సెక్యులర్ అనే పదం కూడా అంతే' అని పేర్కొంది.

## ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

(మొదటి తరువాయి)

28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి. నవంబర్ 22 నాటికి దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. కానీ, గత ఏడాది తో పోల్చితే ఈసారి స్వల్పంగా దరఖాస్తులు తగ్గినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఎన్టీఏ ఇంకా వెల్లడించలేదు. అయితే, జేఈఈ జనవరి సెషన్ పరీక్షలు 2025 జనవరి 22 నుంచి 31 వరకు జరగనున్నాయి. రెండవ సెషన్ ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ఉంటుంది. అడ్మిట్ కార్డులు 2025 జనవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది జేఈఈ పరీక్షలో కొన్ని మార్పులు చేసారు. 2020 కోవిడ్ సమయంలో జేఈఈ సెక్షన్ %దీ%లో ఉన్న ఐచ్ఛిక ప్రశ్నల విధానాన్ని తొలగించి, 10 ప్రశ్నలకు బదులుగా 5 ప్రశ్నలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించారు.అలాగే, న్యూమరికల్ వాల్యూ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ విధానం ప్రవేశ పెట్టారు.

## ప్రైవేట్ రంగంలో ప్రాజెక్టులు, రోడ్లు

(మొదటి తరువాయి)

స్థాయిలో రోడ్ల నిర్వహణను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నారు. వారు టోల్ ఫీజు వసూలు చేసుకుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రోడ్లపైన పైలట్ ప్రాజెక్టుగా టోల్‌గేట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు అసెంబ్లీలో చెప్పారు. ఈ క్రమంలో చంద్రబాబునాయుడు ఏపీలో అభివృద్ధి పనులకు ఈ మోడల్ అనుసరించాలనుకుంటున్నారు. అంటే రోడ్లను ప్రైవేటు కంపెనీలతో వేయిస్తారు. ప్రజల నుంచి టోల్ వసూలు చేస్తారు. ఇప్పటి వరకూ జాతీయ రహదారుల్లో ఈ విధానం ఉంది. ఇప్పుడు రాష్ట్ర రహదారులకూ తీసుకు వస్తారు. అలాగే గోదావరి నీటిని బనకచర్ల వరకూ తీసుకెళ్లేందుకూ ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు రూ. 70వేల కోట్లు ఖర్చవుతాయి. అంటే ఆ డబ్బులూ ప్రజలు కట్టాల్సిందే. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర,జాతీయ రహదారులకు వెళ్లే మార్గాల్లో టోల్‌గేట్లు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు సిఎం తెలిపారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు తానే పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల అభివృద్ధి ప్రతిపాదన చేశానని అప్పట్లో తనను అందరూ వ్యతిరేకించారని, కానీఇప్పుడు దేశ వ్యాప్తంగా నాలుగు, ఆరు, ఎనిమిది, 14 లైన్ల జాతీయ రహదారులు కూడా వచ్చాయన గుర్తు చేసుకున్నారు.

## బీజేపీ బాధ్యత వహించాలి

(మొదటి తరువాయి)

కాదని పేర్కొన్నారు. సంభాల్ ఘర్షణ, మరణాలకు దారి తీసిన వ్యవహారంలో బీజేపీ నేరుగా బాధ్యత వహించాలని వివరించారు. ఈ విషయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం సంభాల్‌లోని మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదులో రెండోసారి సర్వే నిర్వహించటానికి అధికార బృందం రాగా.. అక్కడి స్థానికులు పెద్ద ఎత్తున వ్యతిరేకత తెలపటంతో పోలీసులు వారిపై భాష్పవాయువును, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో ముగ్గురు ముస్లిం వ్యక్తులు చనిపోగా, పలువురికి గాయాలైన విషయం విదితమే. దీంతో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ ఈ ఘటన తీవ్ర దుమారాన్ని రేపింది. ఈ ఘటనపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ స్పందించారు. బీజేపీ, యూపీ ప్రభుత్వ తీరును రాహుల్ తప్పుబట్టారు. "యూపీలోని సంభాల్‌లో ఇటీవల చోటు చేసుకున్న వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ పక్షపాత, తొందరపాటు వైఖరి చాలా దురదృష్టకరం. హింసలో, కాల్పుల్లో తమ ప్రియమైన వ్యక్తులను కోల్పోయినవారికి నా ప్రగాఢ సానుభూతి" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## విద్యార్థులపై కక్షకట్టిన చంద్రబాబు

(మొదటి తరువాయి)

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారిపై చంద్రబాబు కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించింది." అని దానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ కూడా పోస్టు చేశారు. చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందని విమర్శించారు జగన్. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు–నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసిందన్నారు. 1–12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను కూడా దెబ్బతీశారని ధ్వజమెత్తారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువుతున్నవారినీ ఇబ్బందిపెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లమని అన్నారు. ఇలా గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశామని తెలిపారు.

## ఆన్లైన్ మోసాలపై ఫిర్యాదుల వెల్లువ



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్లైన్ మోసాలపై పలు ఫిర్యాదులు నమోదయ్యాయి. బుగ్గ వరపు రమేష్ అనే బాధితుడు తన క్రెడిట్ కార్డ్ నుండి 96 వేల రూపాయలు ఓటీపీ ద్వారా కట్ అయినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాళ్ల వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి తమ కూతురిపై కేసు ఉందని, సీబీఐ పేరుతో గుర్తు తెలియని వ్యక్తి 30 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ కాల్ చేసినట్టు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇలాంటి కాల్స్, సైబర్ నేరలపై ప్రజలు దృష్టి పెట్టి, నేరుగా 1930 కాల్ చేయాలని సూచిస్తున్నారు.

## ఎలికట్ట వరి కొనుగోలు కేంద్రాన్ని షాద్ నగర్ వ్యవసాయ కేంద్రానికి మార్పు...

**-రైతులు గమనించగలరని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ విజ్ఞప్తి.**




**ఫరూక్ నగర్,నవంబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఫరూక్ నగర్ మండల ఎలికట్ట గ్రామంలో నిర్వాహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సోమవారం షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డు కు మార్చడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహిస్తున్న ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, సహకార సంఘం సీఈఓ రఘునందన్ లు సందర్శించి రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉండటం వలన ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలి అని రైతులకి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకొని సన్న వడ్లకి క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే 500రూ. బోనస్ ను సద్వినియోగం చేసుకోగలరని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజ్ కుమార్, ప్యాక్స్ ఇంచార్జి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు



**ప్రయాగ్ రాజ్,25 నవంబర్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో వచ్చే ఏడాది జరగబోయే మహా కుంభమేళాకు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ మహా కుంభమేళా 2025 జనవరి 13న పౌష్య పూర్ణిమ రోజున ప్రారంభమై.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. ఈ కుంభమేళాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బందోబస్తుతో పాటు యాత్రికులకు సంతోషకరమైన వాతావరణం కల్పించడంపై పోలీసులు దృష్టి సారిస్తున్నారు.

## తేజస్ టెంట్ హౌస్ ప్రారంభించిన మందకృష్ణ మాదిగ

**పరకాల (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సోమవారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో తేజస్ టెంట్ హౌస్ అండ్ డెకరేషన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం జరిపారు. ఈ యొక్క కార్యక్రమానికి పరకాల ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కడ్తాల్ మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం ప్రారంభం




**కడ్తాల్,25 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నవంబర్ 19వ తేది నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో కళాకారులతో కలిసి ప్రారంభించిన యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కళాకారులందరూ ఆటపాటల రూపంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యమని అన్నారు. అరు గ్యారంటీలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న వారికి 10 లక్షల ఆరోగ్య భీమా పథకం, వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు నియామక పత్రాలు, స్వయం సహాయక సంఘాలకు నిధులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, మహిళ మండల సమాఖ్య కు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రం మరియు రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ మరియు త్వరలోనే రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే విధంగా స్కిల్ యూనివర్సిటీ, రీజినల్ రింగ్ రోడ్ మరియు ఫ్యూచర్ ఫోర్త్ సిటీ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అభినందనలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజా పాలనలో ప్రజలందరూ బ్రహ్మ రథం పడుతున్నారని, రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం టీమ్ లీడర్ యాదయ్య, మోహన్, రాజు, అపూర్వ, యాదమ్మ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా క్యామ రాజేష్, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, బ్రహ్మాచారి, జంగయ్య, బిక్షపతి, నరసింహ, శ్రీనివాస్, శివలింగం, శ్రీకాంత్, వెంకటమ్మ, శ్రీలత మరియు తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం శంకరన్న కె సాధ్యం

**-స్టేడియం అభివృద్ధి కొరకు 2.75 కోట్ల నిధులు మంజూరు పై సర్వత్ర హర్శం**
**-ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన క్రీడాకారులు**


**షాద్ నగర్, నవంబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోని షాద్ నగర్ మినీ స్టేడియం కు తన కృషి పట్టుదల తో స్టేడియం అభివృద్ధి కొరకు 2.75 కోట్ల రూపాయలు మంజూరు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై సర్వత్ర హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ రోజు క్రీడాకారులు కాంగ్రెస్ యువ నాయకుడు కబీర్ అధ్యర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోని స్టేడియం ఈ రోజు కాంగ్రెస్ అధికారం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిడలకు ఎక్కువ ప్రోత్సహిస్తున్నారని అందుకే స్టేడియం లను అభివృద్ధి పరిచే దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాలనుండి మంచి నైపుణ్యం గల క్రీడాకారులు తయారవుతారని, ఆటల వల్ల ఆరోగ్యం తో పాటు శారీరక మానసిక వికాసానికి తొడ్పడుతాయన్ని అన్నారు. రాబోయే 2034 లో ఒలంపిక్స్ హైదరాబాద్ లో జరగవచ్చని ఇప్పటి నుండే మంచి క్రీడాకారులు తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సాబెర్, చిన్న, మహమూద్, డంగు రమణ, శ్రీపాల్, అఫ్రోజ్, మతిన్, రషీద్, నర్సింహా, రామక్రిష్ణ, జమీల్, మజీద్, కిరణ్ ప్రభు, మహేందర్, ఖైసర్, సురేష్, తదితరులు ఎమ్మెల్యే శంకర్ ను శాలువా తో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,**
**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా,**
**డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**కడ్తాల్, నవంబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తూకం వేసిన మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ. 2300లుగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్స్ నరేష్ నాయక్, వసుపుల శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకయ్య, చేగురి వెంకటేష్, అగ్రికల్చర్ అధికారి శ్రీలత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రా రెడ్డికి సతీ వియోగం

**పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి,25నవంబర్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డికి సతీ వియోగం జరిగింది.రాయపర్తి మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయపర్తి అధ్యక్షులు కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి సోమవారం హన్మకొండ లోని వారి స్వగృహంలో గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హుటాహుటిన వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు.పరామర్శించిన వారిలో మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి నాగుర్ల పరామర్శ



(నీలగిరి ఎక్స్‌ప్రెస్)వరంగల్,25నవంబర్,
కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు.మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి శంకర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఏర్పాటు చేసిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని,బాధిత కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెండా రాజేష్,లడే శ్రీనివాస్,బూర్గుమల్ల ప్రవీణ్,మొక్కిడే రంజిత్,యువరాజ్,అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్వహిస్తున్న హాస్టల్ కి నోటీసులు జారీ చేసిన ఎంఈఓ





ఆమనగల్లు 25, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆమనగల్లు పట్టణంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) పాండు పలు పాఠశాలల్లో సాధారణ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా రిషి టాలెంట్ స్కూల్‌ను సందర్శించారు. నవంబర్ 11న తన గత సందర్శనలో ఈ పాఠశాలలో విద్యార్థుల మూత్రశాలలు దుర్గంధంతో నిండివుండడం, తలుపులు లేకపోవడం గమనించి, ఈ సమస్యలు తక్షణమే సరిచేయాలని ఆదేశించినప్పటికీ, యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని చెప్పారు. ఈ రోజు నిర్వహించిన తనిఖీల్లో మూత్రశాలలు పూర్వపు స్థితిలోనే ఉండటాన్ని గమనించిన ఎంఈఓ, విద్యార్థులు అనుభవిస్తున్న అవస్థలను ప్రస్తావించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. అదేవిధంగా, రిషి టాలెంట్ పాఠశాల యాజమాన్యం అనుమతిపొందిన భవనంలో కాకుండా మరోచోట ప్రాథమిక పాఠశాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. అలాగే, ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్‌ను నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమైంది. ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని యాజమాన్యానికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఈ అంశంపై జిల్లా విద్యాధికారికి నివేదిక సమర్పిస్తామని ఎంఈఓ పాండు తెలిపారు. "విద్యార్థులకు తగిన వసతులు కల్పించడం, ప్రభుత్వ నియమావళిని పాటించడం ప్రతి పాఠశాల యాజమాన్యం బాధ్యత" అని స్పష్టంగా తెలియజేశారు.

# నీలగిరి ఎక్స్ ప్రెస్ రిపోర్టర్ కు బెదిరింపు

చారగొండ, నవంబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
చారగొండ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థ గురించిన వార్త వెలువడింది. ఈ వార్తకు సంబంధించిన వివరణ కోసం పాఠశాల హెచ్ఎం నిర్మలని కలిసేందుకు నీలగిరి ఎక్స్ ప్రెస్ రిపోర్టర్ పాఠశాలకు వెళ్ళినప్పుడు, నిర్మల వారిపై కాంట్రాక్టర్‌ను ఉసిగొల్పి దాడి చేయించినట్లు సమాచారం. "మా అనుమతి లేకుండా ఎట్లా రాస్తావు, నీ అటువంటి వాళ్లను చాలామందిని చూశాను," అని కాంట్రాక్టర్ దుర్భాషలాడి దాడి చేశాడని రిపోర్టర్ ఆరోపించారు. స్కూల్ భవనం బాగాలేదని రిపోర్టర్ చెప్పినప్పుడు, హెచ్ఎం "నేను క్లీనింగ్ చేయమని చెప్పాను, నేనైతే ఆ పని చేయలేను కదా" అని వివరణ ఇచ్చారు. కాంట్రాక్టర్ నాయిని జైపాల్ తమపై బెదిరింపులు చేయడంతో, రిపోర్టర్ "ఎమ్మెల్యే పిఏను నేను, ఎవరు వస్తారో చూస్తా" అని హెచ్చరించారు. తనపై దాడి చేసినందుకు హెచ్ఎం మరియు జయపాల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రిపోర్టర్ కోరారు.

## రెండు రోజులలో సమగ్ర కుటుంబ సర్వే ముగియనుంది

-ఇప్పటివరకు సర్వేలో నమోదు చేసుకొని వారు, నమోదు చేయించుకోగలరు

-షాద్ నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకన్న



షాద్ నగర్,నవంబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విధ్య రాజకీయ కుల గణన సర్వే షాద్ నగర్ పురపాలక సంఘ పరిధిలో 28 వార్డులలో రెండు రోజుల్లో ముగియనుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ పుర కమీషనర్ వెంకన్న తెల్పినారు. మరియు ఇట్టి సర్వే చేసే సమయంలో అందుబాటులో లేని వారు మరియు తమ వివరాలు నమోదు చేసుకోవాలనుకొనేవారు రాంచందర్ రావు, సి. ఆసిస్టెంట్, ఫోన్ నెం. 9959909909తో గాని లేదా పురపాలక సంఘ కార్యాలయములో సంప్రదించి మీ ఏరియా కు సంబందించిన ఎన్యూమరేటర్ వద్ద తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.

## శ్రీ వెంకటాద్రి ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

-ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

-సొంత వ్యాపారాలు చేసుకోవడం ఆర్థిక ఎదుగుదలకు సంకేతం

-మనిషి స్వశక్తితో తన కాళ్లపై తను నిలబడి వ్యాపారం చేసుకున్నప్పుడు ఎదుగుతాడు



జడ్చర్ల,25 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
మనిషి తన స్వశక్తితో సొంతంగా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల, తన కాళ్లపై తాను నిలబడడమే కాకుండా మరింతమందికి ఉపాధి అవకాశాలుకల్పించే అవకాశం లభిస్తుందని, సొంత వ్యాపారం ద్వారా తనకు తాను ఆర్థికంగా ఎదిగి సమాజ ఆర్థిక అభివృద్ధిలో కూడా పాలుపంచుకుంటాడని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణం నుండి కల్వకుర్తి వెళ్ళు రోడ్డులో స్నేహ కంపెనీ దగ్గర అల్వ పాండు ప్రసాద్ లు యజమానులుగా నూతనంగా నిర్మించిన వెంకటాద్రి ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొని ఫంక్షన్ హాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర్ కుంట నవీన్ రెడ్డి తో పాటు ఫంక్షన్ హాల్ యజమానులైన అల్వ పాండు, ప్రసాద్ మరియు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేన్స్ X ఫ్యాషన్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,నవంబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
యూత్ కి కావలసిన సరికొత్త డిజైన్ లతో కొత్త హంగులతో ముస్తబయ్యి నూతన ఒరవడితో ముందుకు వచ్చిన మేన్స్ X ఫ్యాషన్ షోరూం ను షాద్ నగర్ పట్టణం లోని కాలేజీ రోడ్డులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారభించారు. ఇప్పుడు నడుస్తున్న ఫ్యాషన్ ప్రపంచంలో యూత్ కావలసిన అన్ని రకాలైన షర్ట్స్, జీన్స్, లెనిన్, కాటన్ బట్టలు సరసమైనా ధరలకే అందిస్తామని షాప్ యాజమాన్యం మెరుగు రవీందర్ తెలిపారు. ఇప్పటికే పరిగి రోడ్ లో శ్రీ సాయి ఫ్యాషన్ పేరుతో షోరూం ప్రారంభించమని ఇప్పుడు కాలేజీ రోడ్డు లో రెండవ బ్రాంచ్ ఓపెన్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను శాలువ లతో యాజమాన్యం సన్మానించారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్, బస్వం అప్ప,ముబారక్ అలీ ఖాన్, అందె మోహన్, పురుషోత్తం రెడ్డి, మహబూబ్, అప్పి,రవీందర్, రాజేష్ రెడ్డి, శివరములు, మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదునెట్టంబడి మహాపడి పూజ మహొత్సవంలో పాల్గొన్న బీజేపీ నాయకులు







ఇబ్రహీంపట్నం, నవంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలో పదునెట్టంబడి మహాపడి పూజ మహొత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పల ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్ప స్వామికి వేదమంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన, అయ్యప్ప స్వామి జోలపాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, శ్రీశైలం బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అరుట్ల బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతరలో : ప్రశాంత్ రెడ్డి



మంచాల,25 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ప్రకృతి ఒడిలో కొలువైన శ్రీస్వయంభూ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. అరుట్ల కొలువుదీరిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి కి BRS రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మంచాల మండలం BRS యువజన విభాగం అధ్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్త నాయకులతో కలసి స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం BRS నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐదేళ్ల బాలికపై అత్యాచారయత్నం .... శిక్ష

ఇబ్రహీంపట్నం నవంబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) ఐదేళ్ల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఓ యువకుడికి జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. 25వేల జరిమానా విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించింది. పోలీసులు కథనం ప్రకారం . యాచారం మండలం గడ్డమల్లయ్య గూడ గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ అనే యువకుడు మార్చి 13న తన ఇంటి పక్కనే ఒంటరిగా ఉన్న ఐదేళ్లే బాలిక ను బలవంతంగా ఇంటిపైకి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. నెరస్థుడికి కోర్టు 20ఏళ్ల జైలు శిక్ష విధించింది.


## కుటుంబ సమేతంగా... బొడ్డురాయికి అచ్చిని రమేష్ పూజలు.



అంబర్‌పేట్, నవంబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్) అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన బొడ్డురాయికి బీజేపీ OBC మోర్చా సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. అంబర్‌పేటలో బొడ్డురాయి నిర్మించి గనంగా పండుగ నిర్మించిన దేవస్థానం వారిని అభినందించారు. బొడ్డురాయి నిర్మించడం ధ్వర అంబర్‌పేట ప్రజలు సుఖ సంతోషాలతో చలగా వుంటారని అన్నారు. కార్యక్రమంలో అచ్చిని కుటుంబ సభ్యులు అచ్చిని అనూష,అచ్చిని మనీష్, అచ్చిని రిషిత, అచ్చిని వెంకటేశం, అచ్చిని బాగ్యమ్మ, అచ్చిని రాకేష్ తదితరులు పలుగొన్నారు.

## ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 విజేతగా ఎస్ ఆర్ హెచ్ నిలుస్తుంది

-ఎస్ ఆర్ హెచ్ ఆటగాళ్ల జాబితా అద్భుతం
-హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్ ఆర్ హెచ్ అభిమానులు



పరకాల,25నవంబర్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విజేతగా నిలుస్తుందని ఎస్ ఆర్ హెచ్ అభిమానులు దామ సాయి ముకేశ్,దామ శ్రీచరణ్,సిద్ధూ, గణేష్,ముస్తఫా,లవన్ లు ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం పరకాల పట్టణంలో వారు మాట్లాడుతూ సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సందర్భంగా సన్ రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసిన ఆటగాళ్ల జాబితా అద్భుతంగా ఉందని అన్నారు.పాట్ కమిన్స్ రూ. 18కోట్లు, అభిషేక్ శర్మ రూ.14కోట్లు,నితీష్ రెడ్డి రూ.6కోట్లు, హెన్రిచ్ క్లాసెన్ రూ.23 కోట్లు,ట్రావిస్ హెడ్ రూ.14కోట్లు,మహ్మద్ షమీ రూ.10 కోట్లు,హర్షల్ పటేల్ రూ. 8 కోట్లు,ఇషాన్ కిషన్ రూ. 11.25 కోట్లు, రాహుల్ చాహర్ రూ. రూ. 3.2 కోట్లు, ఆడమ్ జంపా రూ. 2.40 కోట్లు ఇలా జట్టులో అత్యంత ప్రతిభావంతులైన్ ఆటగాళ్ళను కొనుగోలు చేసి ఐపీఎల్ లో ఘన విజయం సాధించాలని ఉవ్విల్లూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రకృతి ఒడిలో బుగ్గ రామలింగేశ్వరస్వామి మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం,25 నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం మంచాల మండలం ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి వారి జాతరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే , రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. కుటుంబ సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇక్కడ పుణ్యస్నానాలాచరిస్తే అన్ని శుభాలే కలుగుతాయని ఈ ప్రాంత ప్రజల నమ్మకం. ఈ క్షేత్రంలో నీరు తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తోంది. ఇక్కడ శ్రీరాముడు శివారాధన చేశారని ప్రసిద్ధి.ఈ దేవాలయంలో శివుడు లింగరూపంలోనే కాకుండా విగ్రహ రూపంలో దర్శనమిస్తారు అని



అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రాథాలయ శాఖ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, నియోజకవర్గ యువజన యువ నాయకులు జెర్కొని రాజు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక..

హైదరాబాద్, నవంబర్ 25, (నీలగిరి ఎక్స్ ప్రెస్): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్ అబిడ్స్ లోని పర్వాన హాల్లో జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి రెండున్నర సంవత్సరాల ఫెడరేషన్ కార్యక్రమాలను నివేదికను ప్రవేశపెట్టారు. నివేదిక పై చర్చ జరిగిన అనంతరం నూతన రాష్ట్ర కమిటీకి ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు కే.వేణుగోపాల్, పరిశీలకులుగా ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం. ప్రకాష్ రావు సహాయకులుగా సీనియర్ నాయకులు జె. రాంచంద్రం గారు వ్యవహారించారు. అధ్యక్షులుగా సిహెచ్. అనిల్ కుమార్ జడ్పిహెచ్ఎస్ మత్తమాల, కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, జడ్పిహెచ్ఎస్ నడికుడ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా పి.నారాయణమ్మ, జెడ్ పి హెచ్ ఎస్ జి దేదీరకద్ర, మహబూబ్‌నగర్ జిల్లా పాతూరి మహేందర్ రెడ్డి, జెడ్పిహెచ్ఎస్బి సిరిసిల్ల,సిరిసిల్ల జిల్లా డి.శ్రీనివాస్,జెడ్పిహెచ్ఎస్ గానుగుపాడు, జనగామ జిల్లా ముప్పాని కృష్ణారెడ్డి, జెడ్పిహెచ్ఎస్ నూతనకల్, సూర్యాపేట జిల్లా మార్పల్లి లక్ష్మయ్య యాదవ్, జెడ్పిహెచ్ఎస్ అనంతసాగర్, సంగారెడ్డి జిల్లా బి.రాజు, ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు గా ఆత్రం భుజంగరావు, జిహెచ్ఎస్ లక్షెట్టిపేట పి ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా రావుల రమేష్ పిఎస్ కొకొండ, హనుమకొండ జిల్లా సిద్ధోజు కవిత, జెడ్పిహెచ్ఎస్ ఆలేరు, మహబూబాబాద్ జిల్లా ఎస్. విజయ్, జి హెచ్ ఎస్ నయాబజార్, ఖమ్మం జిల్లా భోగ రమేష్, జెడ్పిహెచ్ఎస్ తట్లవాయి, జగిత్యాల జిల్లా దామెర







రాజయ్య, జెడ్పిహెచ్ఎస్ ఐనాపూర్, సిద్దిపేట జిల్లా వై.పద్మ, జెడ్ పి హెచ్ ఎస్ గాంధీనగర్, ఖమ్మం జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం దేవేంద్రప్ప, నారాయణపేట జిల్లా సభ్యులుగా జి.రఘుపతి యాదవ్, జెడ్పిహెచ్ఎస్ బీర్పూర్ జగిత్యాల జిల్లా డి జానకి దేవి, పి.ఎస్.దుర్శేడు ఎన్నికయ్యారు.

# ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

-తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి
-16,35,000 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి

వనపర్తి నవంబర్ 25 (నీలగిరి ఎక్సప్రెస్): ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తం అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి వనపర్తి నియోజకవర్గం లోని ఏడు మండలాలకు సంబంధించి 53 మంది లబ్దిదారులకు పదహారు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు విలువైన సీఎం





రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,మత్స్య కారుల సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య, చిర్ల జనార్ధన్ జిల్లా దివ్యాంగుల సేల్ అధ్యక్షులు గంజాయి రమేష్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సమ్మద్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి.బాబా,పెద్ద మందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్,గోపాల్ పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు యల్లయ్య, సీనియర్ నాయకులు రాగి వేణు,కోళ్ల వెంకటేష్,వెంకటేశ్వరరెడ్డి ,జి .నాగార్జున, జానపేట నాగరాజు, అబ్దులా, భాస్కర్ p.r.o , షేక్ ఇర్ఫాన్, వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఆర్డీవో శ్రీను నాయక్ ఆకస్మిక తనిఖీలు





**కల్వకుర్తి, నవంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ పరిధిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఆర్డీవో శీను నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎస్ సి బి హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాలు ఆరా తీశారు. హాస్టల్ వార్డెన్ దీపను అడిగి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలంటూ ఆదేశించారు. కూరగాయలు, పప్పు మొదలైనవి కూడా పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే అన్నం, కూరగాయలు, పప్పు అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా, ఆర్డీవో శీను నాయక్ మాట్లాడుతూ, "ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. పిల్లల దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన భోజనము, కూరగాయలు అందించాలి. ప్రతి విషయంలో నాణ్యత పాటించాలని" అన్నారు.

## వాటర్ ప్లాంట్ మరియు కళావేదిక ప్రారంభించిన జూపల్లి భాస్కరరావు





**చారగొండ, నవంబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

చారగొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతన వాటర్ ప్లాంట్ మరియు కీర్తిశేషులు ఉడుతల జగ్గారావు జ్ఞాపకార్థంగా కళావేదికను నిర్మించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జూపల్లి భాస్కరరావును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, "తన తండ్రి ఆశేషాలను పాటిస్తూ, పేద విద్యార్థుల కోసం తన సొంత నిధులతో ఈ వాటర్ ప్లాంట్ మరియు కళావేదికను నిర్మించడం జరిగినది. నేను ఇదే స్కూల్లో చదువుకున్నాను కాబట్టి పేద విద్యార్థుల కోసం ఎల్లప్పుడూ సహాయం అందిస్తాను" అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలంటే ఈ స్కూల్ కార్పొరేట్ స్థాయి స్కూల్‌కు దీటుగా అభివృద్ధి చేస్తానని, ఇది సాధ్యం అవుతుందని నమ్మకంగా చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గురువుల మాటలు పాటిస్తూ, క్రమశిక్షణతో మెలగాలని, తద్వారా ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సత్యహరిచంద్ర ఫౌండేషన్ రాములు యాదవ్, ప్రశాంత్, మహేష్, భగవాన్, కమలాకర్ రావు, సిరాజ్, కొండల్, సలీం, గోరింట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతమ్మకు నివాళులర్పించిన జర్నలిస్టులు



**నర్సంపేట ఆర్సి నవంబర్ 25 నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరబోయిన శ్రీనివాస్ తల్లి మేదరబోయిన లక్ష్మీకాంత గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన తోటి జర్నలిస్టులు లక్ష్మీకాంత మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి తమ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఆకారపు మోహన్, కోశాధికారి జెల్ల నరేష్, కమిటీ సభ్యులు నరేష్, సుమంత్, నాగరాజు, శ్రీకాంత్, ఏకాంబరం తదితరులు నివాళు లర్పించారు.

# కొత్తగూడెంలో బీఆర్ఎస్ సమావేశం..





**కొత్తగూడెం, నవంబర్ 25, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

దీక్షా దివస్ ను విజయవంతం చేయడంలో భాగంగా కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో సోమవారం సాయంత్రం పార్టీ ప్రముఖులు, నాయకులు సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009 నవంబర్ 29వతేదీన ఆమరణ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక రోజును గుర్తు చేసుకుంటూ ప్రతిఏటా నవంబర్ 29వతేదీని దీక్షా దివస్ గా పాటిస్తూ బీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. దీక్షా దివస్ భద్రాద్రి కొత్తగూడెం ఇంఛార్జిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు. దీక్షా దివస్ ను విజయవంతం చేయడంలో భాగంగా దాని ఇంఛార్జి ఎంపీ రవిచంద్ర సూచన మేరకు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యతన సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ దిండిగల రాజేందర్, కొత్తగూడెం మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్మెట్ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్.

**అబ్దుల్లాపూర్మెట్, నవంబర్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**






అబ్దుల్లాపూర్మెట్ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్, చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరియు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి పరీక్ష పేపర్ను రిలీజ్ చేస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్దుల్లాపూర్మెట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ సార్ మరియు మండల ఉపాధ్యాయ బృందం. ఈ సందర్భంగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్‌లో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలియజేశారు. ఈ పరీక్షా పత్రంలో 8,9 మరియు 10 తరగతికి సంబంధించిన విజ్ఞాన శాస్త్ర అంశాలలో బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి. దీని కొరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.5లు ఫీజు, ప్రైవేటు పాఠశల విద్యార్థులకు రూ.10లు ఫీజు కట్టవలసి ఉంటుంది. పాఠశాల స్థాయిలో మొదట పరీక్ష జరుతుతుంది. వివిధ పాఠశాలలలోని విజేతలందరకూ మండల స్థాయిలో పరీక్ష నిర్వహిస్తారు. మండల స్థాయిలోని విజేతలకు జిల్లా స్థాయిలో పరీక్ష నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో విజేతలందరకు రాష్ట్రస్థాయిలో పరీక్ష ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి భువనేశ్వరి జిల్లా వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ వెంకటేష్, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు ఏర్రయ, నవీన్, రజిని, మండల నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి టెస్ట్,... ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్ కరంటోత్... చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ అనేది విద్యార్థులకు సైన్స్ పై అవగాహన మరియు వారి ఆచరణాత్మక శాస్త్రీయ పరిజ్ఞానాన్ని సవాలు చేసే పోటీ అని తెలియజేశారు.

## శ్రీ గోదా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు ప్రారంభం

-శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రోత్సవ పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు

**షాద్ నగర్,నవంబర్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక బహుళ దశమి నుండి కార్తీక బహుళ ద్వాదశి వరకు ఈనెల 25 వ తేదీ నుండి 27వ తేదీ వరకు శ్రీ గోదా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు సోమవారం రాత్రి ప్రారంభం అయ్యాయి. శ్రీ గోదా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలకు స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు హాజరై పూజారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అత్యంత వైభవంగా జరుగునున్న ఈ వేడుకలు

ఉదయం: సుప్రభాత సేవ, పంచామృత అభిషేకము, ఆరాధన, అర్చన, బాలభోగము, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం: విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనము, మృత్స్యం గ్రహణము, అంకురారోపణము, పవిత్రాదివాసము కార్యక్రమాలు



నిర్వహించబడునని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మంగళవారము

ఉదయం : సుప్రభాత సేవ, ఆరాధన, అర్చన, బాలభోగము, తీర్థ ప్రసాద వితరణ, మూలమంత్ర, మూర్తి మంత్ర హెూమము, పవిత్రారోహనం, రాజభోగము సాయంత్రం: విష్ణు సహస్రనామ పారాయణము, మూలమంత్ర, మూర్తి మంత్ర హెూమము, నివేదన, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 27వ తేదీన ఉదయం: ఆరాధన, అర్చన, సేవాకాలము, హెూమము, మహా పూర్ణాహుతి, పవిత్రావరోహణ అష్టోత్తర శత కలశాభిషేకము (108) అలంకరణ, శ్రీ పుష్పయాగము, నివేదన, తీర్థ ప్రసాద వితరణ, యాజమానులకు పవిత్ర మాలధారణ, పండిత సన్మానము కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పలబట్ల బాలరాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గుకిషోర్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా





-ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, రెడ్యానాయక్ తదితర ప్రముఖులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో మహాధర్నాకు హాజరు...

**మహబూబాబాద్, నవంబర్ 25, నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, జగదీష్ రెడ్డి, అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీలు మాలోతు కవిత, బాల్క సుమన్ తదితరులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో మహాధర్నాకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటు పేరుతో పేద దళిత, గిరిజన రైతుల భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ అమానుషంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించింది. ఈ మహాధర్నాకు గిరిజనులు, రైతులు, మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలివ్వడంతో మహబూబాబాద్ దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.